# లియోన్ ట్రాట్స్కీ ఇంటిపై దాడి.

డేవిడ్ అల్ఫరో సిక్యురోస్
అనువాదం: యార్లగడ్డ వెంకటరావు

మెక్సికన్ విప్లవాత్మక కుడ్య కళా ప్రవీణుడు, ఫాసిజం నుండి స్పానిష్ ప్రజాస్వామ్య రిపబ్లిక్కును రక్షించడానికి జరిగిన పోరులోప్రత్యక్షంగా పాల్గొన్నవాడిగా ప్రఖ్యాతిగాంచిన వ్యక్తి డేవిడ్ సిక్యురోస్. 1940 మే లో లియోన్ ట్రాట్స్కీ ఇంటిపై జరిగిన దాడిలో అతని పాత్ర గురించిన విషయం అస్పష్టతతో మేఘావృతమై ఉంది. మెక్సికోలోని సిక్యురోస్ ఫౌండేషన్ యొక్క ఆర్కైవ్లనుండి (పురాతన పాత్ర భాండాగారంనుండి)ఇక్కడ మొట్టమొదటగా ప్రచురిస్తున్న సిక్యురోస్ కోర్టులో చేసిన ప్రసంగం ఈ విలక్షణమైన సంఘటనలో ఈ కళాకారుడి రాజకీయ ఉద్దేశాలను వివరిస్తుంది. స్పెయిన్లో జరిగిన ఫాసిస్టు వ్యతిరేకపోరాటంలో ట్రాట్స్కీవాద POUM యొక్క ప్రతికూల పాత్రను ప్రత్యక్ష అనుభవం నుండి సిక్యురోస్ ఈ చర్యకు ప్రేరణ పొందాడు. మెక్సికోలో ట్రాట్స్కీ ఉండటం వలన మసకబారిన మెక్సికన్ ప్రజాస్వామ్యం యొక్క గౌరవాన్ని నిలబెట్టాలని అతను కోరుకున్నాడు/ భావించాడు. హిట్లర్ యొక్క సైన్యం తూర్పున దాడికి సిద్ధంకావడంతో, సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా ట్రాట్స్కీ మెక్సికోను వేదికగా వాడుకోవడానికి వ్యతిరేకంగా నిరసన చర్యను ప్రారంభించవలసిన అవసరం ఉందని సిక్యురోస్ భావించాడు. మితవాద (ప్రగతినిరోధక) హెర్ష్ యొక్క పత్రికా సామ్రాజ్యం నుండి ట్రాట్స్కీకి డబ్బు ముడుతున్న సాక్ష్యాధార పత్రాలను రక్తపాతం లేకుండా సంపాయించి, కుంభకోణాన్ని వెలికితెయడం ద్వారా మెక్సికోలోని ట్రాట్స్కీ యొక్క ప్రధాన కార్యాలయాన్ని మూసివేసే దిశగా కార్డెనాస్ ప్రభుత్వంపై వత్తిడి పెంచడానికి ఈ నిరసన రూపకల్పన చేయడం జరిగింది. ఈ సాయుధ నిరసన అపజయంతో ముగిసింది. ట్రాట్స్కీ తన భార్య దాయగా మంచం కింద దాక్కున్నాడు, ఈ దాడి గందరగోళంలో సిక్యురోస్ కనుగొనాలనుకున్న పత్రాలను కనుగొననే లేదు; ట్రాట్స్కీ మెక్సికోలో గట్టిగా స్థిరపడ్డాడు. ఈ దాడితో తమకు సంబంధం లేదని మెక్సికో కమ్యూనిస్టు పార్టీ స్పష్టంగా ప్రకటించింది. సిక్యురోస్ కార్యకలాపాలతో ఎటువంటి సంబంధం లేని ఒక దాడిలో ట్రాట్స్కీ హత్యకు గురయ్యాడు. ఈ దాడి కారణంగా అనేక నెలల అజ్ఞాతవాసం, జైలు మరియు అనేక సంవత్సరాల ప్రవాసం సిక్యురోస్ అనుభవించవలసి వచ్చింది. న్యూయార్క్ లోని ఇంటర్నేషనల్ పబ్లిషర్లు ఇటీవల ప్రచురించిన ఫిల్ స్టెయిన్ యొక్క సిక్యురోస్ ఆత్మకథలో మీరు వివరాలు పొందవచ్చు/ కనుగొనవచ్చు. 1930లలో స్పెయిన్ లోనూ మరి ఇతరచోట్లా కమ్యూనిస్టులు, ప్రజాతంత్ర ఉద్యమం ఎదుర్కొన్న సమస్యల యొక్క విస్తృత స్వరూపాన్ని సిక్యురోస్ కోర్టులో ఇచ్చిన వాంగ్మూలం వివరిస్తుంది. మెక్సికో లోని అమెరికా సంయుక్త రాష్ట్రాల రాయబారి ద్వారా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సమాచారాన్ని FBI కి(ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కు) ట్రాట్స్కీ అందిస్తున్నాడనే విషయం అప్పటికి సిక్యురోస్ కు తెలియదు. 1956లో (CPSU) సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 20వ మహాసభ జరిగిన తరువాత ట్రాట్స్కీ యిజంపై విమర్శను తగ్గించారు. కృశ్చేవ్ 1923-24లలో ట్రాట్స్కీ మద్దతుదారుడని కగనోవిచ్ తన జ్ఞాపకాలలో వివరించినందున, అతని 'రహస్య ప్రసంగం' తన రాజకీయ మూలాలకు తిరిగివెళ్ళడాన్ని సూచించడంలో ఆశ్చర్యం గొలిపేది ఏమీ లేదు.

దానిని సాధ్యం మరియు అనివార్యం చేసిన రాజకీయ కారణాలు. దానిని పొదిగిన మానసిక-రాజకీయ ప్రక్రియ. నా భాగస్వామ్యానికి కారణం.

సాధారణ ప్రజాభిప్రాయం కొరకు.

ప్రత్యేకించి మెక్సికన్ కార్మికవర్గానికి.

కోయొకాన్లోని కోర్టు మొదట న్యాయమూర్తికి

లియోన్ ట్రాట్స్కీ ఇంటిపై దాడి

ప్రజా సైన్యంలో భాగంగా రిపబ్లిక్ కొరకు పోరాడడానికి 1937 మొదటి రోజుల్లో మెక్సికన్ పోరాట యోధులు స్పెయిన్ చేరుకున్నప్పుడు, అధ్యక్షుడు కార్డెనాస్ విప్లవం కోసం పోరాడడానికి స్పానిష్ ప్రజలకు ఒక వైపున ఆయుధాలు అందిస్తూ మరొక వైపున మెక్సికో నుండి విప్లవానికి వ్యతిరేకంగా పోరాడడానికి ట్రాట్స్కీకి ఆయుధాలు ఇచ్చి మద్దతు ఇస్తున్నాడనే భరించలేని నిందను మేము ఎదుర్కొన్నాము, దీని సహజ పరిణామంగా 'ఇంతకూ ముందే లెక్కించలేని నిష్క్రియాపరత్వాన్ని దాటుకువచ్చిన మెక్సికన్ కార్మికోద్యమానికి' ఇదేమీ తక్కువ క్రూరమైన అవమానం కాదు.

ఇంతటి లోతైన ఆగ్రహాన్ని తుడిచివేస్తామని మెక్సికన్లమైన మేము చేసిన ప్రతిజ్ఞా

విఫలమయ్యింది. మెక్సికన్ల సాంప్రదాయక రాజకీయ ఆతిధ్యాన్ని గురించి మా వాదనలకు ప్రతిగా అవును, నిజమే ; మార్టీ, జులియో ఆంటోనియో మెల్లా, ఫ్రెస్టెస్ యొక్క తల్లి వంటి విప్లవకారులకు ఇచ్చిన సాంప్రదాయక రాజకీయ ఆతిధ్యం సరైనదే కాని అత్యంత ముఖ్యమైన అంతర్జాతీయ ప్రతీఘాత విప్లవ కేంద్ర కార్యాలయానికి ఆతిధ్యం, రక్షణ ఇవ్వడం సరైనది కాదు అనే తర్కబద్ధమైన జవాబు మాకు ఇచ్చారు.

స్పానిష్ మరియు అంతర్జాతీయ యూనిట్లలోని శ్రేణులలో ఇదే విధమైన తీవ్రమైన ఖండనను మేము ఇప్పటికే ఎదుర్కొన్నాము. అత్యంత గూఢమైన కార్డెనిస్టా వైరుధ్యాన్ని వారికి వివరించమని అన్నిదేశాల పోరాటయోధులూ మమ్మల్ని అడిగారు. ఇది మెక్సికో యొక్క విప్లవ కార్మికవర్గ ఉద్యమానికి అవమానకరమైనదనే నిర్ధారణకు ప్రతి ఒక్కరూ మా పేలవమైన వాదనలతో వచ్చారు. మెజారిటీ కార్మిక సంఘాల అభిప్రాయానికి వ్యతిరేకంగా అధ్యక్షుడు కార్డెనా ముందుకు సాగారనే మా సమాధానం, మెక్సికో ప్రభుత్వానికి మరియు మన దేశం లోని వ్యవస్థీకృత ప్రజల అసంపూర్ణ, బలహీనమైన చర్యల పట్ల వ్యతిరేకంగా అభిప్రాయాన్ని పునరుత్పత్తి చెయ్యడం మినహా మరేమీ చెయ్యలేదు.

అందరికీ, అది వివరించలేనిది. చైతన్యరహిత రాజకీయాల పరధిలో ఇది ఇమడలేదు. ప్రగతిశీల ఉద్యమం నుండి ఉత్పన్నమైన అత్యంత ప్రభావ శీలమైన విప్లవ ప్రతీఘాత ఆచరణ రూపం ఇది.

ఇంతలో ట్రాట్స్కీ ప్రచురణలో ఉన్న పత్రికను స్వాధీనం చేసుకున్నాడు. అందునా మెక్సికన్ రిపబ్లిక్ రాజధాని లోనే అతనికిచ్చిన రాజకీయ శరణార్ధిస్థాయి వారికి గల చట్టబద్ధ కార్య కలాపాలన్నిటికీ ఇది వ్యతిరేకమైనది,అత్యంత ప్రగతిశీల అధ్యక్షుడైన అధ్యక్షుడు కార్డెనా ఆధ్వర్యంలో తలెత్తిన వైరుధ్యం ఇది. వీరోచిత వామపక్ష తీవ్రవాద నాయకునిగా చలామణి అవుతూ, ఈ అబద్దాలకోరు మెక్సికన్ మరియు అంతర్జాతీయ విప్లవ ఉద్యమానికి వ్యతిరేకంగా ప్రతి దేశం లోనూ విప్లవ ప్రతీఘాత శక్తులు తీవ్రమైన దాడి జరుపుతున్న చారిత్రిక సమయంలో, పోలీసుల రక్షణలో ఉన్న అజేయమైన ఆ పత్రికలో ద్వేషపూరితమైన కారుకూతలు వ్రాశాడు.

అత్యంత వెనుకబడిన మెక్సికన్ (బూర్జువాలూ)పెట్టుబడిదారులూ, అలాగే అన్ని దేశాల పెట్టుబడిదారులు కూడా రష్యన్ విప్లవ ప్రారంభ కాలంనాటి లెనిన్, స్టాలిన్ల పార్టీలోని క్రూరమైన సభ్యునిగా ట్రాట్స్కీని పరిగణించడం కొనసాగించారు, కానీ తమకు అత్యంత ప్రముఖ శత్రువుకు ప్రముఖ శత్రువైన, స్థానిక ప్రతీఘాత విప్లవ పోరాటాలకూ, ప్రపంచ వ్యాపిత ప్రతీఘాత విప్లవ పోరాటాలకూ తగినంత అపూర్వమైన కుతర్కాన్ని ఉపయోగించి, మద్దతిస్తున్న స్టాలిన్ వ్యతిరేక ట్రాట్స్కీకి సోదరభావాన్ని అందించారు. ప్రచారానికి పూర్తిగా తలుపులు తెరవటం దీనికి మొదటి అడుగు.

ఈ లోపం వేళ్ళూనుకోగలదని మేమప్పుడు ఊహించలేదు. "మెక్సికన్ కార్మికోద్యమం శక్తివంతమైనది(దీనిని ధృవీకరించడం జరిగింది). లాటిన్ అమెరికాలోనే అత్యుత్తమమైన కార్మికోద్యమం. కార్మిక సంఘాలపై మెక్సికన్ కమ్యూనిస్టు పార్టీ యొక్క, దాని సానుభూతిపరుల యొక్క ప్రభావం గణనీయమైనది.ఇంకా పాపులర్ ఫ్రంట్ లేకుండానే, నిజమైన పాపులర్ ఫ్రంట్ కు పునాది ఏర్పరచిన, కార్మికులను, రైతులను, సైనికులను, చేతివృత్తులవారిని, మేధావులను, నూతన జాతీయ బూర్జువా వర్గం లోని ప్రగతి శీల శక్తులను సంఘటిత పరచిన "పార్టిడో డే లా రివల్యూషన్ మెక్సికానా" ఏర్పాటు చేసిన వారిలో దాని ప్రతిష్ట కూడా ముఖ్యమైనది. ఇప్పటికే కార్మిక సమూహం, రైతాంగం, విప్లవోద్యమం కలిసి 'మర్గ్విమాటురా'కు వ్యతిరేకంగా జరిగిన శక్తివంతమైన పోరాటంలో మీకు ఎందుకు అధికారం ఇచ్చామని అటువంటి ఉత్సాహంతో ఆయనను అడుగుతున్న దానిని తన ప్రభుత్వ స్వభావానికి విరుద్ధంగా కాకుండా మెక్సికన్ విప్లవంలో అత్యంత ప్రజాదరణ పొందిన అధ్యక్షుడు కార్డెనాస్ దానిని తిరస్కరించలేదు.[1]

దురదృష్టవశాత్తు మెక్సికో నుండి నిరాశాజనకమైన వార్త మాకు అందింది. కార్డెనాస్ నిర్ణయానికి వ్యతిరేకత ఉంది కానీ అధికారంలో ఉన్న ఈ సమూహం యొక్క అధికారిక ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక కార్యకర్తముందు ఉంచిన బహుళ జనాదరణ పొందిన విప్లవకర ప్రజల యొక్క అత్యవసర మరియు పోరాట నిర్ణయంలా కాక అది దుఃఖంతో విలపిస్తున్నట్టు, జింకల డిమాండులా అది ఉన్నది. ఒక పితృస్వామ్య వ్యవస్థలో నాయకునిలా తన నిర్ణయంపై స్థిరంగా ఉన్నాడు.

మెక్సికన్ విప్లవంయొక్క సాహసోపేతమైన నిర్దేశాన్ని ఆశిస్తున్న వారి నుండి కన్నీటి వేడికోళ్ళ లేఖలు ఆ తరువాత అందాయి. (ఈ విషయంలో రహస్యంగా)అతనియొక్క చిత్ర విచిత్రమైన మరియు జనరంజక వింతైన మిశ్రమ పాత్రకు అధ్యక్షుడు మేడరిస్మో కార్డెనాస్ ఆత్మహత్యకు అంతరంగంలో

వణుకుతూ అభిశంసన చేశారు. అతని ఉదారవాద ప్రభుత్వ విధానాలలో రెండవ స్పానిష్ రిపబ్లిక్ ప్రధాన మంత్రి ఆజానాను పోలి ఉన్నాడని, మెక్సికన్ విప్లవం ఇచ్చిన అత్యుత్తమ అధ్యక్షుడని మాకు తీవ్ర నిరాశతో చెప్పారు.

అప్పటికే కలిసిపోయి ఉన్న మెక్సికన్ రాజకీయ వాస్తవికతలో కొంత భాగాన్నయినా కనుగొనాలనే భ్రమలో మేము మరింతగా ఆరాతీయడానికి వత్తిడి చేశాము. కార్డెనాస్ యొక్క రాజకీయ వేదికకు, అతని ప్రజానురంజక సంస్కరణలతో సంఘీభావంగా మెక్సికన్ కమ్యూనిస్టు పార్టీ దాని వ్యూహాల యొక్క ప్రాథమిక అంశాలలో ఒకటిగా పాప్యులర్ ఫ్రంట్ ను చేసింది. ఆవిధంగా, కార్డెనాస్మో యొక్క ప్రగతిశీల శక్తులతో ఐక్యతను భగ్నం చేసే లేదా ప్రమాదం లోకి నెట్టేది ఏదైనా తన ప్రస్తుత విధానానికి విరుద్ధమైనదని కమ్యూనిస్టు పార్టీ పరిగణించింది.మంచిదే కానీ, కార్డెనాస్ యొక్క కార్మిక ప్రగతిశీల సమూహంతో కార్మికవర్గ సంఘీభావం, కమ్యూనిస్టు సంఘీభావం కలిగి ఉండడమంటే అర్థం కార్మిక వర్గం దాని అగ్రగామి దళం చేసే ప్రతి నిర్ణయానికీ అణగిమణిగి ఉండడం కాదనీ(రాజకీయ గతివిజ్ఞానంలో నిశ్శబ్దం ఒకే మాదిరిగా ఉంటుంది)అని మేము జవాబిచ్చాం. కాదు, అధ్యక్షుడు కార్డెనాస్ యొక్క అపారమైన వ్యక్తిగత గ్రహణశీలత మాత్రమే, మెక్సికో యొక్క విప్లవశక్తుల ఐక్యతను దెబ్బతీసే ప్రాణాంతక విరామాన్ని ఇస్తుందని మేము వాదించాము. నమ్మకమైన, ఉమ్మడిగా, ఎంత శక్తివంతంగానైనా చేసిన అభిశంసన విభజించకపోవడమేకాదు (ఐక్యతను విచ్ఛిన్నం చెయ్యకపోవడమే కాదు) మరింత దృఢమైన ఐక్యతను స్థాపిస్తుందనేది మా మనస్సునుండి తొలగించలేని నమ్మకం.

మొదటి దాన్ని గురించి మాకు స్వల్పంగా కూడా సందేహంలేదు. దేశాన్ని పాలిస్తున్న నూతన ప్రగతిశీల బూర్జువా వర్గం ముందు మెక్సికన్ కార్మికోద్యమం ( లొంగిపోవడంలో) మోకరిల్లడంలో మొదటి చర్య అంటాము దాన్ని. ప్రజాదరణ పొందిన ప్రభుత్వానికీ దానికి అధికారాన్ని కట్టబెట్టిన విస్తృత ప్రజానీకానికీ మధ్య సంబంధాలను సాధారణీకరించ గలిగిన ప్రజాస్వామ్య రూపాలకు జరిగిన తీవ్రమైన గాయం ఇది. అప్పటికే పిండస్థ రూపంలో ఉన్న అధ్యక్షుడు కార్డెనాస్ యొక్క పితృస్వామిక సైనిక నియంతృత్వానికి ప్రారంభం అది. మెక్సికో యొక్క విప్లవకర కార్మికోద్యమం తన స్వాతంత్రాన్ని క్రమంగా కోల్పోవడానికీ మరియు ప్రాణాంతకమైన మూలానికి ఉదాహరణ. మొత్తం మీద మా భూమిలో, అధునాతన కార్డెనిస్టా సంస్కరణల ఆరోహణ క్రమం నుండి స్వతంత్రంగా వ్యవస్థీకృత శ్రామికులూ మరియూ ప్రజా బాహుళ్య మద్దతు పొందిన శక్తులపై ప్రగతి నిరోధక శక్తుల వరుస విజయాలకు నాంది ఇది.

అందులో మేము పాత్రదారులమైన , స్పెయిన్లో అంతర్యుద్ధం బయటపడిన పరిస్థితులు, మెక్సికో నుండి వచ్చిన వార్తలు సృష్టించ్జిన నైతిక నష్టానికి పరిహారం కాదు. అంతర్యుద్ధకర పరిస్థితులలో ఆందోళనకరమైన చట్టబద్ధ విధానాలతో ఆశ్చర్యకరంగా వారు పాలన సాగించారు. శాంతియుత పరిస్థితులలో అంతర్యుద్ధాన్ని నివారించడంలో విఫలమైన రిపబ్లికన్ ప్రభుత్వం, తమ పాలనను అంతర్యుద్ధానికి తగినట్లు మలచడంలో ఆశక్తులైనట్లు కనపడుతున్నది. సాయుధ పోరాటం ప్రారంభం అయిన ఒక సంవత్సరం తరువాత కూడా యుద్ధ స్థితియొక్క ఒక్క డిక్రీని (అత్యవసర పరిస్థితిని) కూడా ప్రకటించలేదు. సమీప భవిష్యత్తులో అటువంటి డిక్రీని ప్రకటించే సూచనలేవీ కూడా లేవు. యుద్ధ రంగం లోనూ, వెనుకతట్టునా అనివార్యమైన యుద్ధ చట్టం కొరవడింది. అంతర్యుద్ధ హిమపాతంలో నిద్రలో పనిచేస్తున్న విధంగా పాలన చెయ్యడం దేనిని సూచిస్తునదో స్పానిష్ కమ్యూనిస్టు పార్టీతప్ప ఇతర రిపబ్లికన్ పార్టీలు ఎంతో కొంత స్థాయిలో అర్థం చేసుకున్న సూచనలేవీ కనపడలేదు.

పాప్యులర్ ఫ్రంట్ ప్రభుత్వ నీడలో రిపబ్లికన్ ప్రభుత్వం యొక్క ఖచ్చితమైన ఆర్థిక పరిజ్ఞానంతో అవే రాజకీయ, కార్మిక సంఘాలలో, వ్యవసాయ మరియు సైనిక సంస్థలలో ఆ విధంగా గూఢచర్యం, విద్రోహం, దేశద్రోహం, మరియు ట్రాట్స్కీయిజం యొక్క రెచ్చగొట్టే చర్యలు, విధేయ ప్రాంతాలలో ఫ్రాంకోయిస్టు పంచమాంగదళ వాగాడంబరం యొక్క అత్యంత ప్రభావవంతమైన కేంద్రకం ఎటువంటి అడ్డంకీ లేకుండా ఉద్భవించి అభివృద్ధి చెందాయి.ఇది చాలా వింతగా (అనూహ్యంగా) ఉన్నప్పటికీ స్పెయిన్ లోని ట్రాట్స్కీయిస్టుపార్టీ నేషనలిస్టా ఆర్మీ అని పిలవవబడుతున్న దాని కేంద్రకార్యాలయం కొరకు ప్రత్యక్ష సేవకోసం గూఢచర్యం, విధ్వంసం మరయు రెచ్చగొట్టడంపై ఆధారపడిందని గుర్తించడానికి రిపబ్లికన్ అధికారులకు పదమూడు నెలలు (1936, జులై 18 నుండి 1937, జూన్ 17 వరకు)పట్టింది. ఈ శత్రు గూఢచార ఏజంట్ల వార్తాపత్రికలలో, మాగజైన్లలో 'ఫాసిజం సమాధి మాడ్రిడ్! ప్రభుత్వ సమాధి కెటలోనియా ' అంటే పాప్యులర్ ఫ్రంట్ యొక్క సమాధి,విప్లవ ప్రతీఘాత శక్తుల సాయుధ దాడికి ఎదురొడ్డి నిలచిన కార్మిక మరియు స్పానిష్ ప్రజల ఐక్యతకు సమాధి వంటి నినాదాలను చదవడం

సరిపోదు.

సహజంగానే ఈ చెట్టు ఫలాలను అందించాల్సి ఉంది: 1937, మే 3న అంటే మార్క్సిస్టు లెనినిస్టు సనాతన వాదులని పేరుగాంచిన POUM యొక్క ఆసలన రాజకీయముఖం బయటపడిన రెండున్నర నెలల తరువాత, 'లా బటల్లా', అలెర్టా తదితర వారి ప్రచార సాధనాలు వివరించలేని స్వేచ్ఛతో రిపబ్లికన్ ఫ్రంట్ యొక్క అంతిమ ప్రతిఘటనా క్షేత్రమైన బార్సేలోనాలో వెల్లువెత్తిన తరువాత రెండున్నర నెలలకు, వారు ఎక్కుపెట్టిన సాయుధ తిరుగుబాటు, మారు వేషంలో ఉన్న అరాచకవాద అల్లరి మూకలు, లొంగిపోవాలని ఏడ్చేవారి డిమాండ్లు, ఎంత మూల్యమైనా చెల్లించి శాంతి కావాలని కోరే పెట్టుబడి దారులు, మరియు పాప్యులర్ ఫ్రంట్ లోని రాజీ కోరేవారిపై తమ దేశద్రోహ కుయుక్తులతో అంతర్యుద్ధాన్ని కార్మికవర్గ తిరుగుబాటుగా మలిచేవారు, వెనుకతట్టున చేసే ఆకస్మిక దాడులు పరిస్థితిని సంక్లిష్టం చేశాయి. 850మంది స్పానిష్ ప్రజల ప్రాణాలను బలిగొన్న, 2,600మంది స్పానిష్ ప్రజలను క్షతగాత్రులను చేసిన తిరుగుబాటు అది. మాకొయోకాన్ శరణార్థి, వేధింపులకు గురైన అమాయక రాజకీయనాయకుడు వ్యవస్థీకృత ప్రజల యొక్క పోరాటసంకల్పం యొక్క ఉదాసీనత కారణంగా అధ్యక్షుడు కార్డెనాస్ చే ప్రేమతో మెక్సికోలో వేరు చేయబడినాడు.

కానీ మెక్సికోలో కూడా పరిస్థితులు ఏమంత బాగా లేవు. వాగాడంబర ట్రాట్స్కీవాదంచే బలోపేతమైన విప్లవ ప్రతీఘాత శక్తులు జరుపుతున్న మరింత హింసాత్మక దాడులకు వ్యతిరేకంగా జరుగుతున్న రోజువారీ పోరాటాలలో క్రమంగా, (తాజా సమాచారం ప్రకారం) అధ్యక్షుడు కార్డెనాస్ తటస్థ ప్రభుత్వ భావనను ప్రతిసారీ ఎక్కువగా తీసుకు వస్తున్నాడు.దేశం లోని ప్రతీఘాత విప్లవశక్తులు కోరినదానిని కొంతమేరకు అతను నెరవేరుస్తున్నట్లు కనపడుతున్నది. అజ్నా లాగా(స్పానిష్ రిపబ్లిక్ యొక్క రక్తపాతంతో కూడిన అనుభవం తరువాత) మెక్సికన్ విప్లవాన్ని భౌతికంగా కాపాడుతున్న సైన్యం, రాజకీయంగా తటస్తంగా ఉండే ఒక సంస్థగా ఉండాలని అతను నమ్ముతున్నాడు. దాని ప్రధాన అధికారులు, అధికారులు, నాన్ కమీషన్డ్ అధికారులు, సిపాయిలు అతని నిర్వచనం ప్రకారం మెక్సికన్ విప్లవానికి వ్యతిరేక రాజకీయ పార్టీల శ్రేణులలో ప్రతీఘాత విప్లవ పార్టీల శ్రేణులకు కూడా సేవలందిస్తారు. అజానా లాగా (ద్రోహానికి గురైన స్పానిష్ రిపబ్లిక్ కొరకు)రాజకీయ విధానాన్ని, రాజకీయ సమాచార సేవను సృష్టించడం తన ప్రభుత్వానికి మచ్చ అని అధ్యక్షుడు కార్డెనాస్ నమ్మాడు. అజానా లాగా (స్పానిష్ రిపబ్లిక్ యొక్క చెడు అనుభవం నుండి కూడా) దౌత్య మరియు రాయబార సేవల రాజకీయ పరిగణనల పరిధి వెలుపలివి అనీ సాంకేతిక నియామాలకే లోబడి ఉంటాయనీ అధ్యక్షుడు కార్డెనాస్ నమ్మాడు. అత్యంత ప్రమాదకరమైనది, అధ్యక్షుడు కార్డెనాస్ యుకాటన్ లోని లాటిఫాన్డియాస్ ను రద్దుచెయ్యడం వంటి తన చాలా తీవ్రమైన తన సంస్కరణలకు సమాంతరంగా యాంకీలు గతంలో జోక్యం చేసుకొని లాటిఫాన్డియాస్ లో లేదా మెక్సికన్ రాజకీయాలలో ఉన్న వారి వ్యక్తిత్వాలలో అధికారిక జోక్యాన్ని, తదితరాలను అనుమతించడం. ప్రజాదరణ పొందిన సంస్కరణలు ఎంతగా అమలు జరిగితే అంతే తీవ్రంగా వీటికి వ్యతిరేకంగా ప్రగతి నిరోధకుల, సామ్రాజ్యవాదుల హింస తీవ్రంగా ఉండడం తార్కికంగా కనుపిస్తుంది. దేశమంతటా విస్తరించి ఉన్న ఆర్థికంగా బలవంతులైన మన శత్రువులలో ఈ వైఖరి భయంకరంగా అభివృద్ధిచెందుతున్నది. ప్రతీఘాత విప్లవశక్తుల చేతిలో దెబ్బ తినకముందు స్పానిష్ రిపబ్లిక్కులో ఉన్న విశాల దృశ్యాన్ని పోలి ఉంది ఇది.

ఈ వార్త నాటకీయ చిత్రాన్ని పూర్తిచేసింది. అటువంటి తీవ్రమైన వాస్తవాల ముంగిట మెక్సికన్ విప్లవోద్యమం చాలా కొద్ది సమాధానాన్నికూడా పొందలేదు. ఫ్రాంకో అధికారాన్ని స్వాధీనం చేసుకోవడాన్ని సాధ్యం చేసిన ఉదారవాద సజీవ పత్రంలో అంతర్యుద్ధ ఓటమివైపు ప్రయాణాన్ని లేదా లొంగుబాటును సుసాధ్యం చెయ్యడాన్ని ఆపడానికి తగినంత తీవ్రంగా ఏమీ లేదు. అంతర్జాతీయ ఫాసిజంతో తన అనుబంధాన్ని నిరూపించుకున్నందుకు, విదేశాంగ శాఖా మంత్రి ఇంజనీరు ఎడ్వర్డ్ లే కి వ్యతిరేకంగా ప్రచారానికి అత్యంత విలక్షణమైన వారి భావావేశాలలో ఒకటి పిలుపునిచ్చింది. మొత్తం మీద మెక్సికన్ రాజకీయాలలో ఇతర విషయాలలో మాదిరిగానే అధ్యక్షుడు కార్డెనాస్ యొక్క ఈ భావావేశం మాతృస్వామ్య పద్ధతిలో ముగిసింది.

బహుశా, మెక్సికోలో ట్రాట్స్కీ రాజకీయ కార్యకలాపాలను కొనసాగించనివ్వడంలో కార్డెనాస్ ప్రభుత్వం యొక్క సహనం గురించిన వివరణ ఈ ప్రజాస్వామ్య తటస్థతలో మరియు మెక్సికన్ కార్మికోద్యమ శైశవదశలోని రక్తలేమిలో దొరికింది. కానీ నిష్పాక్షిక వాస్తవం ఏమిటంటే, అధ్యక్షుడు కార్డెనాస్ తనకిచ్చిన పత్రికను (ట్రిబ్యూన్) బయటి నుండి మెక్సికన్ పోలీసులు పదిమంది పిస్టల్లు, రైఫిళ్లు, బాయ్నెట్లతో రాత్రింబవళ్ళు రక్షిస్తుండగా లోపల పదిమంది విదేశీ సాయుధులు రక్షిస్తున్న జాతీయ

మరియు అంతర్జాతీయ విప్లవ ప్రతీఘాత శక్తుల కేంద్ర కార్యాలయంగా స్వల్పకాలం లోనే విప్లవానికి అతిపెద్ద  కపట సూత్రదారి, స్పెయిన్ రిపబ్లిక్కులో పౌమిస్టా (POUM) యొక్క గూఢచర్యం యొక్క పుట్టుకతోనే ఉన్నతాధికారి,  మార్చగలిగాడు. కార్యదర్శులు, టైప్ రైటర్లతో, వారున్న స్థలం నుండే నగరం వెలుపల మరియు వారున్న స్థలం నుండే అమెరికా సంయుక్త రాష్ట్రాల ఉచిత రవాణా (Free Transit)ద్వారా విదేశాలతో రోజువారీ సంబంధాలతో ఒక రాజకీయ కేంద్రాన్నిస్థాపించాడు. ఇదంతా కూడా, చట్టబద్ధమైన ఆమోదం అసాధ్యమైనందున, మెక్సికో ప్రభుత్వ కార్యదర్శి ఆమోదంతో అంటే మెక్సికో ప్రభుత్వం యొక్క అక్రమ సమ్మతితో జరిగినట్లు సహజంగానే కనపడుతున్నది. మెక్సికోలో ఉన్న అత్యంత చట్టబద్ధమైన ప్రభుత్వం యొక్క అక్రమ రక్షణలో జరిగిందని చెప్పవలసి వస్తుంది. మెక్సికన్ అధికారుల అజ్ఞానం వలన ఇదంతా జరిగిందని చెప్పడం గొప్ప అవమానం.

అసలు వాస్తవం ఏమిటంటే, ఒక సత్యానికి మరొకదాన్ని జోడించాలి: విప్లవ మెక్సికో నుండి మెక్సికన్ విప్లవానికీ, అంతర్జాతీయ విప్లవానికీ వ్యతిరేకంగా ఆతను పోరాడటానికి వీలుగా అధ్యక్షుడు కార్డెనాస్ ట్రాట్స్కీకి ఆయుధాలు అందించాడు, కానీ దీనికి తోడు ఈ ఆయుధాలు గొప్ప సామర్థ్యాన్ని అందిస్తున్నందున అతని దిగువస్థాయివారు ఆతృతతో ఉన్నారు.

మెక్సికోలో విప్లవం పైనుండి తయారౌతున్నదని దూరం నుండి చూసేవారికి కూడా స్పష్టమే. దాని భవిష్యత్తు ప్రాధమికంగా మంచి పితృస్వామిక సంకల్పం మీద ఆధారపడి ఉంటుంది తప్ప మరేమీ లేదు. చాలా ఆధునిక ప్రజా సంస్కరణలను రిపబ్లిక్ అధ్యక్షుడు సఫలం చేశారు, కానీ ఈ సంస్కరణలు పునాదిగా నిజమైన సామాజిక శక్తి లేకపోవడంతో తీవ్రమైన ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. మెక్సికో యొక్క రాజకీయ మరియు కార్మికోద్యమం నుండి ఉద్భవించిన స్పష్టమైన వాస్తవికత ఇది. మన దేశంలోని అత్యంత బలహీనమైన విప్లవశక్తులు అత్యంత స్నేహపూర్వక పాలన యొక్క (అప్పటికి) మూడున్నర సంవత్సరాలలో చెప్పుకోతగినంత ప్రముఖంగా పురోగతి సాధించినట్లు కనపడడంలేదు.దాని కదలికలలో వెనుకబాటుతనాన్ని ధృవీకరించే స్థాయికి ప్రజల రాజకీయ పునాదులు ఇంకా నిర్మించలేదు, రాజకీయాలలో నిలబడి, స్థిరంగా ఉండడం తిరోగమనాన్ని సూచిస్తుంది. నేటి మెక్సికన్ విప్లవాన్ని ఫలవంతం చెయ్యగలిగిన ఏకైక సంస్థ పాప్యులర్ ఫ్రంట్ దీర్ఘ కాలంలో సాధ్యమయ్యే ఒక వాస్తవంగా కొనసాగుతున్నది తప్ప మరేమీ కాదు. దాని ప్యూపా దశ (Chrysalis) పార్టీ ఆఫ్ మెక్సికన్ రివల్యూషన్(మెక్సికన్ విప్లవ పార్టీ) దాని పూర్వీకుడు 'జాతీయ విప్లవ పార్టీ'(కాల్లెస్ యొక్క నూతన ధనాఢ్య ప్రగతినిరోధకుల పార్టీ)అనుభవించిన  అన్ని అనారోగ్యాలనుండి బాధపడుతున్నది, అది మరింత ఆధునిక మరియు మెరుగైన సూత్రీకరణ ప్రతిపాదనలతో దాని వదరుబోతు తనం యొక్క ఆవిష్కరణను మాత్రమే సాధించింది. సారాంశంలో సమర్థులైన (నామమాత్రమైన వారు లెక్కలోకి రారు)నూతన ధనాఢ్యవర్గం యొక్క ఉప నాయకుల చేతిలోని అధికారస్వామిక సామంత రాజుల యొక్క రాజకీయ అంగంగా కొనసాగింది,అది ఎప్పుడూ ప్రగతిశీల రంగానికి అనుగుణంగా లేదు.

స్పెయిన్లో చోటుచేసుకున్న ప్రాణాంతక/ప్రమాదకర  పరిణామాలు  మరియు మెక్సికో నుండి మాకందుతున్న వార్తలు నా దేశ రాజధానికి వేగంగా వెళ్ళడానికి నన్ను ప్రేరేపించాయి. స్పెయిన్లో ఫాసిస్టు మలుపు కారణమైన కారణాలను వివరిస్తూ ఇచ్చిన ఒక సవివరమైన లిఖితపూర్వక పత్రం, విప్లవ ప్రతీఘాత శక్తుల పెరుగుదల నేపథ్యంలో, ఆత్మహత్యా సదృశ్యమైన ఉదారవాద ప్రక్రియలను ఆపడానికి, అధ్యక్షుడు కార్డెనాస్ కు గొప్ప అనుభవంగా ఉపయోగపడుతుందని నేను అనుకున్నాను. అన్నిటికన్నా, స్పెయిన్లో మేము చేస్తున్న యుద్ధంలో జరుగుతున్న విపరీతమైన లోపాలను గమనించకుండా, ఆ యుద్ధానికి సంబంధించిన వీరోచిత అంశాలపై మాత్రమే వారు ఆసక్తి చూపుతున్నట్లు కనిపిస్తున్నందున, ఈ అనుభవాన్ని సంపూర్ణంగా మెక్సికన్ విప్లవ కార్మికోద్యమం పూర్తిగా తెలుసుకోవాలని నేను నమ్మాను.ఈ నా నమ్మకానికి అదనంగా, స్పెయిన్లో ఓటమిని వేగవంతం కావడానికి తోడ్పడిన లోపాలు మరియు నిర్లక్ష్యం పట్ల చోటు చేసుకుంటున్న అసంతృప్తిని తొలగించడానికి, ఈ ప్రతిష్ట తోడ్పడుతుందని నేను ఊహించాను.

ఈ ఉద్దేశంతో, ఎక్స్ట్రీమధురాయుద్ధరంగంలో పనిచేస్తున్న 46వ మిశ్రమ బ్రిగేడ్ కు ప్రధానాధికారిగా  నేను ఉన్నందున రక్షణ శాఖ మంత్రి అయిన లార్డ్ ఇండలేసియో ప్రిటోను రెండు నెలల సెలవుకు అభ్యర్థించి అనుమతి పొందాను. పరిపూర్ణమైన మిలటరీ భాగాలను కొనే అదనపు కర్తవ్యంతో, 1937, నవంబరు 10న నేను అమెరికా సంయుక్తరాష్ట్రాలకూ, మెక్సికోకూ బయలుదేరాను.

అధ్యక్షుడు కార్డెనాస్ తో నేను స్పష్టంగా మాట్లాడాలనుకున్నాను. ఘోరమైన ప్రతీఘాత విప్లవ

కార్యచరణతో అధికారాన్ని చేజిక్కించుకోడానికి సిద్దంగా ఉన్న ప్రజాస్వామ్యానికి శత్రువుతో తప్పుగా ప్రజాస్వామిక విధానాన్ని అనుసరించడం ద్వారా అనుసరిస్తున్న రాజకీయ నిర్లక్ష్యం తెచ్చిపెట్టే ప్రాణాంతక పరిణామాలను గురించి, రక్తసిక్తమైన స్పానిష్ అనుభవాలనుండి ప్రతిదానినీ ప్రత్యక్ష వివరాలతో అతని ముందుంచాలనుకున్నాను. ఈ తిరుగుబాటుదారుడైన ద్రోహి స్పెయిన్లో తెరపైకి తెచ్చిన ద్రోహానికి సంబంధించిన పత్రాలను ముందుంచి ట్రాట్స్కీకి మెక్సికోలో ఆశ్రయం ఇవ్వడంలో ఉన్న ప్రాణాంతక లోపాన్నిఎత్తిచూపాలనుకున్నాను. బాహ్యకోణంలో చాలా సార్లు అవి (అవివేకంతో కూడుకున్నవో)పిల్లచేష్ట లో, సైనిక పరిస్థితుల తీవ్రతలో విస్తరించాయో, మొత్తం శత్రువు యొక్క చివరి నేరాలకు, అంతర్గత శత్రువుకు పంపిణీ చేయ్యడలో క్రమశిక్షణ లోపించడం, నిష్క్రియాపరత్వం, సాధారణ లేదా సృజనాత్మక ఆవిష్కరణ లోకి పరివర్తన చెందాయో అతనిముందుంచాలనుకున్నాను.

ఈ ధ్యేయంతో, మెక్సికో కమ్యూనిస్టు పార్టీ పోలిట్ బ్యూరో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయమని నేను అడిగాను. కానీ మెక్సికో కమ్యూనిస్టు పార్టీ పోలిట్ బ్యూరో నా జోక్యాన్ని ఆమోదిస్తూ, దానిని ప్రతిపాదించిన శైలిని అంగీకరించలేదు. తెలిసిన అధ్యక్షుని మనోభావాలకు హాని కల్గించడానికి అది ఇష్టపడలేదు. అతనిలో దాగిఉన్న ఉద్వేగభరితమైన స్వాతంత్రేచ్చకు గాయం చెయ్యడానికి అది ఇష్టపడలేదు. రాజకేయ బలహీనతకు నాటకీయ రుజువు ఇది, అనుసరించడంపై నాకు బాధాకరమైన ఊహ, భక్తి వ్యూహం నాకు పనికిరానిది. అధ్యక్షుడు కార్డినోస్ ను కనీసం 'గులాబీ రేకులతోనైనా' తాకడం మెక్సికోలోని విప్లవకారులకు ఇష్టం లేదని స్పెయిన్లో చెప్పినట్లు నేను ఇప్పటికే విన్నాను. ఈ విచిత్రమైన కార్మికవర్గ 'దౌత్యనీతిని' గురించి అప్పటికే స్పెయిన్లో చెప్పినట్లు విన్నాను.

నేను అప్పుడు పితృస్వామ్య నియంతృత్వ(caudillismo) అధ్యక్షుడు కార్డెనాస్ సమక్షంలో ఉన్నాను. మెక్సికన్ కార్మికోద్యమం యొక్క అదే పాక్షిక లొంగుబాటుతత్వంతో నేను ఈ పితృస్వామ్య నియంతను ఎదుర్కొంటున్నాను. మెక్సికన్ కార్మికోద్యమం యొక్క స్వాతంత్ర వైఫల్యం ముందు, పోరాట వైఫల్యానికి కారణమైన అదేకేంద్రంలో ఉన్నాను. ప్రజాస్వామిక దేశంలో పాప్యులర్ ఫ్రంట్ లేకపోవడానికి ప్రామాణిక రుజువు అది. స్పానిష్ అంతర్యుద్ధంలో స్థానిక మరియు అంతర్జాతీయ యోధులను అంతమొరటుగా ఖండించిన 'ట్రాట్స్కీ వ్యవహారంలో' మెక్సికన్ విప్లవకారుల యొక్క (నిర్వీర్యతకు) బలహీనతకు కేంద్రకారణం అది.

పర్యవసానంగా ప్రధాన ద్వారం నుండి కాక దొడ్డిదారిన ప్రవేశించి కార్యాచరణకు పూనుకోవలసి వచ్చింది. అధ్యక్షుడు కార్డెనాస్ కు పరోక్షంగా,సంకేతరూపంలో, మెక్సికన్ వాస్తవ పరిస్థితులలో ఇమిడి ఉన్న ప్రమాదాలను గురించి చేరే విధంగా స్పానిష్ అద్దం ద్వారా దౌత్యమార్గాల పూతతో సృష్టించవలసివచ్చింది. రెండు దృగ్విషయాల అతిశయోక్తితో మరియు దీర్ఘకాలంలో నాఉద్దేశ్యంమరియు రూపకంగా 40 పేజీల నివేదికను వ్రాసి, ఆయనకు నేను వ్యక్తిగతంగా అందించాను. డొంకతిరుగుడుగా, తప్పించుకుంటూ అనేక గంటలపాటు నేను ఆయనతో జరిపిన ఆత్మీయ చర్చలలో నా గొంతు ఎండిపోయింది, అధ్యక్షుడిని కూడా బాధపెట్టి ఉంటుంది.ఈ విషయం ఆయనలోని సున్నితత్వ నాడిని కదిలిస్తుందని భావించి, సహజంగానే నేను సున్నితమైన అన్నిజాగ్రత్తలూ తీసుకొని ట్రాట్స్కీ వ్యవహారాన్ని ప్రస్తావించాను.

నా స్వదేశ రాజధానిలో మూడురోజులు ఉన్న తరువాత నేను స్పెయిన్ తిరిగివచ్చాను. ఎందుకంటే నిష్పాక్షికమైన నా వాగ్దాటి శక్తి మీద నాకున్న నమ్మకంతో నేను పూర్తి ఆశతో వెళ్లాను. నేను నా బ్రిగేడ్ కేంద్రానికి తిరిగివచ్చాను. 46వ మిశ్రమ బ్రిగేడ్ అప్పటికి సియెర్రా హీర్రెర సెక్టార్లో ఉంది. మా గొప్ప పోటీలో ఎంతోకొంత మేరకు మెక్సికో నుండి వచ్చే వార్త మారుతుంది, పాలనా పద్ధతులు రూపాంతరం చెందుతాయనే నమ్మకంతో నేను ఆసమయంలో వేచి ఉన్నాను.నేను చేసింది చాలా తక్కువ, అల్పమైనది కానీ పరిష్కారం కోసం అవసరమైన పరిస్థితులకు తగ్గట్లు సంఘటనల అభివృద్ధి మెరుగవుతుంది. ఖచ్చితమైన ఏ వార్తా లేకుండా చాలాకాలం గడిచిన తరువాత మెక్సికో మరియు స్పెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమయ్యింది. ఏడు నెలలు గడిచాయి. నా వేగవంతమైన మరియు సుదూర ప్రయత్నాల ప్రభావాలు అవి (అప్పటికి ఇంకా ఏమి మిగిలి ఉన్నాయి)? నేను మెక్సికో నుండి తిరిగివచ్చిన తరువాత సైనిక చర్యలలో గడిచిపోయిన ఆ సుదీర్ఘమైన నెలల కాలం నా దేశానికి సంబంధించినంతవరకు నిశ్శబ్దంగా నడిచిన కాలం మరియు స్పెయిన్లో చోటుచేసుకున్న ప్రాణాంతకమైన సైనిక ఘటనలకు సంబంధించి అనివార్యమైన నిరాశాజనకమైన సుదీర్ఘమైన నెలలు అవి.

ఇప్పటికే ఇరవై నెలల సైనిక ఘర్షణలు సాగాయి,కానీ స్పెయిన్ రిపబ్లిక్కులో యుద్ధం యొక్క చుక్కానిగా అత్యవసరస్థితి కొనసాగుతున్నది. ఇరవై నెలల యుద్ధం కానీ ఫలాంగిస్టుల, అరాచక వాదుల,

ట్రాట్స్కీయిస్టుల మెరుపుదాడులు, రిపబ్లిక్కును కూలదోసే ప్రక్రియని వేగవంతం చేసిన బలమైన పంచమాంగదళం అభివృద్ధి చెందినప్పటికీ, మార్షల్ లా సూచనలేవీ కనపడడం లేదు. ట్రాట్స్కీయిజాన్ని స్పానిష్ అంతర్యుద్ధానికి ముందు ఒక సిద్ధాంత భ్రష్టత్వంగా, విప్లవశ్రేణులను రెచ్చగొట్టే ప్రమాదంగా నేను చూసేవాడిని. ప్రతిదేశంలోని విప్లవ ప్రతీఘాత శక్తుల అత్యంత భయంకరమైన వాగాడంబర అంగమని ఈ యుద్ధసమయంలోనే అది నిరూపించుకుంది. నా అదుపాజ్ఞలలోనే ఉన్న సైనిక విభాగాల శ్రేణులలోనే (82వ మరియు 46వ బ్రిగేడ్లలో నిర్వచించిన పాత్ర తోనూ, మరియూ 87, 89, 109 మరియు 62బ్రిగేడ్లలోనూ వీటికి తోడూ 29వ డివిజన్లలో తాత్కాలిక పాత్రతోనూ) రిపబ్లికన్లలోనే ఉన్న గూఢచారులతోనూ, విధ్వంసకులతోనూ, రెచ్చగొట్టేవారితోనూ, ఓటమి వాదులతోనూ, పారిపోయిన మరియు లొంగిపోయిన వారితోనూ కూడిన ఫ్రాంకో యొక్క పంచమాంగ దళంతో దానికున్న రోజువారీ కపట కూటమిని నేను చూశాను, అనుభవించాను/ భావించాను. బార్సిలోనాలో వారు చేసిన లెక్కించలేని ద్రోహం చాలు వారే నిజమైన సూత్రధారులని తెలుసుకోవడానికి, నాకు వారి ముఖాలు చూడవలసిన పనిలేదు.

అధ్యక్షుడు కార్డెనాస్ ప్రభుత్వం యొక్క అత్యంత ప్రగతిశీల పాలనలో స్పానిష్ ప్రజల ప్రయోజనాలకొరకు సంఘీభావంగా అనేక మార్లు భౌతిక మరియు నైతిక మద్దతు ఇచ్చిన; చాలా మంచి అధునాతన సంస్కరణలను తెచ్చిన, ఇంకా తెస్తున్న నా దేశం మెక్సికోలో, సనాతన మార్క్సిస్టు టార్టూఫియన్ దుస్తుల మాటున దాచి ఈ అన్యాయాలను గర్భంలోదాల్చి, నిర్వహించి అమలు చేస్తున్న సంస్థకు ప్రధాన కార్యాలయానికి ఏ మాత్రం తీసిపోని దానికి ఆశ్రయం ఇవ్వడం నేను అంగీకరించలేక పోయాను. అటువంటి దేశద్రోహుల ప్రధాన లక్ష్యం, నిజంగా, చిత్తశుద్ధితో యుద్ధం చేసిన ఏకైక శక్తి, విజయం కోసం సానుకూలంగా పనిచేసిన ఏకైక శక్తి, నిజమైన యుద్ధ ప్రభుత్వంగా రూపాంతరం చెందిన ప్రభుత్వం క్రింద కార్మికులందరినీ, స్పెయిన్ యొక్క ప్రసిద్ధ మరియు ప్రగతిశీల శక్తులన్నిటినీ ఉమ్మడి శతృవుకు వ్యతిరకంగా ఐక్యం చెయ్యడానికి ధృఢమైన నిర్ణయం తీసుకున్న ఏకైక శక్తి, (ఫ్రాన్సుచే) ఫ్రాంకోచే, అతని ఫాసిస్టు సహచరులు మరియు అంతర్జాతీయ ప్రగతినిరోధక శక్తులచే అత్యంత శతృపూరిత దాడికి గురైన రిపబ్లికన్ విభాగం, స్పానిష్ కమ్యూనిస్టు పార్టీ అని నేను తెలుసుకోవాలి, నిస్సందేహంగా స్పష్టం చెయ్యాలి.

ఈ పరిస్థితులలో ప్రజా సైన్యం శ్రేణులలో పనిచేసిన విదేశీయులందరినీ స్పెయిన్ వదిలివెళ్ళమని బాధాకరమైన ఆదేశం వచ్చింది. ఇటాలియన్, జర్మను దురాక్రమణ సైన్యాలను ఆ విధంగా బహిష్కరించగలనని రెండవ రిపబ్లిక్కు ప్రభుత్వం అమాయకంగా ఆలోచించింది. కొద్ది కాలం తరువాత స్పెయిన్ యొక్క వాయువ్యదిశలో ఇటాలో-జర్మన్ వర్గాల సైనిక కార్యకలాపాలు వేగవంతమయ్యాయి,మరియు దీనితో బార్సేలోనాను కోల్పోవడం, వీరోచిత ప్రజలకు విపత్తూ సంభవించాయి. సహజమైన ముగింపు ఏమిటంటే ప్రజాస్వామ్య దేశాలు చేసిన ద్రోహం మరియు రాజకీయ పిచ్చి మర్యాదల ఆకస్మిక దాడులు మరియు వీటి మధ్య మెక్సికోలోని తన ప్రధాన కార్యాలయం నుండి ట్రాట్స్కీ యొక్క నిర్దేశంలో పనిచేస్తున్న మార్క్సిస్టు-లెనినిస్టులమని పిలుచుకునే అంతర్జాతీయ రెచ్చగొట్టేవారి బృందం పట్ల నిరంతరాయంగా జరిగినలోపాలు, అసంబద్ధమైన గొలుసుకట్టు ఉదాసీనతల యొక్క సహజ పరిణామం కూడా ఇది.

మా ఓటమి కొందరు చెబుతున్నట్లు ప్రజాస్వామ్య దేశాల పిరికితనం యొక్క ఫలితం గా గానీ కాదనే నమ్మకంతో మేము స్పెయిన్ నుండి వెళ్ళాము. చాలామంది చెబుతున్నట్లు అంతర్జాతీయ విప్లవ సంఘీభావ వైఫల్యం యొక్క ప్రత్యేక ఫలితం కూడా కాదు. దేశప్రజలను అందరినీ ఐక్యతను నిర్మించడంలో వామపక్ష పార్టీల అసమర్థత యొక్క ప్రత్యేక పరిణామం కూడా కాదు ఇది. ప్రైఇటో మరియు అతని శిష్యులు అనుకుంటున్నట్లు 'ప్రజల అరాచకం' యొక్క ప్రాధమిక పరిణామం కూడా కాదు ఇది. మా దృష్టిలో, చట్టబద్ధంగా ఆత్మహత్య చేసుకోవడంలో, (పౌర మరియు సైనిక పంధాలో మాట్లాడితే) యుద్ధ తంత్రంతో యుద్ధమెలా చెయ్యాలో తెలియని, అంతర్యుద్ధాన్ని అంతర్యుద్ధ పద్దతిలో నడపడం తెలియని రిపబ్లికన్ ప్రభుత్వాల యొక్క అపురూపమైన బలహీనతలలో ఓటమికి ప్రారంభ కారణాన్ని, ప్రారంభ స్థానాన్ని కనుగొనాలి.

అవే మరియు మరింత స్వచ్ఛమైన కారణాలవలన అదే జరగడం ప్రారంభమయ్యిందని మేము రాజసంతో చెబుతాము. కానీ సాధారణ వివాదాస్పద వాగ్దాటి మరియు మంచి శక్తితో అదే అగాధంలోకి, మృత్యు మార్గం లోకి ప్రయాణాన్ని ఆపడం అక్కడ సాధ్యమేనా? మేము దాన్ని చెయ్యాలనుకున్నాము. కానీ మన శక్తి ఫలితాన్ని ఇవ్వలేకపోతే, అడ్డంకులను తొలగించవలసి యుంటుంది, దానికి మార్గం

ఉంటుంది. ఈ విధంగా స్పెయిన్ యొక్క చేదు అనుభవం నుండి మాకు అనర్గళమైన అనుభవం ఉంది!1939, ఫిబ్రవరిలో మేము మెక్సికో చేరుకున్నాము. రాజకీయ విశాలదృశ్యం అక్కడ మాకు కనపడింది. యూరపు నుండి మేమందుకున్న నిరాశాజనకమైన వార్త క్లుప్తంగా ఉంది. ఫ్రాంకో అధికారాన్ని చేపట్టే ముందు స్పెయిన్ రిపబ్లిక్కులో నెలకొన్న పరిస్థితులు బహుశా కారణమై ఉండవచ్చు.

నాలుగేళ్ళ పాటు అధికారంలో ఉన్న మెక్సికన్ వామపక్ష వాదులు (ఏమి వ్యంగ్యం), సాహసవంతులైన తమ మితవాద పోటీదారులు 'అగోర్జొండాస్'4 నుండి ఆత్మరక్షణలో ఉన్నారు. ప్రభుత్వం తన కాడిల్లిస్మో మరియు తటస్థ ఉదారవాదానికి, చెవిటి మరియు మూగ, వైరుధ్యాన్ని గురించి వివరించడం అధ్యక్షుడు కార్డెనాస్ కు కష్టం ఐనప్పటికీ నిరంతరాయంగా తన ప్రజాదరణ పొందిన మరియు సామ్రాజ్యవాద వ్యతిరేక సంస్కరణలను కొనసాగించాడు! మెక్సికో కమ్యూనిస్టు పార్టీ దాని అప్పటి జాతీయ నాయకత్వం (నేషనల్ కమిటీ) యొక్క అవకాశవాదం వలన తీవ్రమైన సోమరితనంతోనూ; కార్మిక కర్షక ఉద్యమం దానియొక్క మొరోనిస్టా5 అవశేషాల వలన మరియు దాని దళారీ బూర్జువావర్గ 6రాజకీయాలవలన అనుచరుల్లో విప్లవ చైతన్యం లేక దాదాపు జడత్వంతో ఉన్నది, గతంలో మెక్సికన్ విప్లవ పార్టీగా గుర్తింపు పొందిన పార్టీ అత్యంత చీకటి ]లోనూ మరియు వ్యక్తిత్వం లోపించిన అధికారస్వామ్యంలోనూ మరియూ నూతన ధనాఢ్య పాలకవర్గ ఉప-కాడిల్లో నిరంకుశ సామంతుల చేతుల్లోనూ చిక్కుకు పోయింది.

ప్రతిగా, ప్రతీఘాత విప్లవం, పోర్ఫిరియోఇజం, హుఎర్టాయిజం, కాలిజం, అల్మంటిజం పెరిగే క్రమంలో ఉన్నాయి, వారి ఫాసిస్టు మిత్రులు మొత్తం అధికార యంత్రాగంలో అన్ని చోట్లా దుడుకుగా, గర్వంతో ఉన్నారు. రిపబ్లిక్కుకు సంఘీభావం తెలిపిన ప్రభుత్వం ఉన్న దేశంలో స్పానిష్ ఫలాంగేలు సంపూర్ణ స్వేచ్ఛతో, ఎటువంటి శిక్షా లేకుండా వారి ఫాసిస్టు ఇంఫారాలను, చిహ్నాలను హోటళ్ళలో ప్రదర్శిస్తున్నారు; ఫాసిస్టు వ్యతిరేక ప్రజలు 1935లో ఓడించిన గోల్డెన్ షర్టులు (బంగారు చొక్కాలు)పునరుత్థానం పొందారు; పితలాటకం పెట్టే కొత్త సంస్థలు రాజకీయ రంగంలో కనుపించాయి; సినార్కి్వస్టా పార్టీ, కమ్యూనిస్టు వ్యతిరేక రివల్యూషనరీ పార్టీ, జాతీయ స్థాయిలో లేదా రాష్ట్ర స్థాయిలో మరెన్నో మెక్సికన్ కమ్యూనిస్టు పార్టీకి, కార్మిక సంఘాలకు,వ్యవసాయ సంఘాలకు వ్యతిరేకంగా రోజువారీ దూకుడుకు సాధనాలుగా అభివృద్ధి చెందుతున్నట్లు కనపడుతున్నది. హిట్లర్ తరహా తిట్లతో కూడిన వాగాడంబారంతో, కాలిజం, అంటే నయా ధనాఢ్య విప్లవకారులలో అదృష్టవంతులలో వారి 'మాక్సిమాతురా' పతనమైనప్పటికీ వారి ఆర్ధిక శక్తి చెక్కు చెదరకుండా పరిరక్షించడం జరిగిందనే ఊహనుండి, మిలిటెంట్ రాజకీయ రంగంలో తమ కాడిల్లో నాయకత్వాన్ని సవాలుగా తీసుకున్నాడు అనే దానినుండి, అదే మెక్సికన్ విప్లవ పార్టీ శ్రేణులనుండి, ఉద్భవించినది. విప్లవ మెక్సికోను రద్దుచెయ్యాలనే వ్యక్తీకరణ ప్రవాహం ఉన్నదనడంలో సందేహం లేదు. ఫాసిజం మరియు ఉత్తర అమెరికా యొక్క బూర్జువా వర్గం లోని తీవ్రవాద విప్లవ వ్యతిరేక శక్తుల మద్దతుతో జనాభాలోని నిర్వహణ మరియు వెనుకబడిన రంగాలు అన్నిటిలోనూ వేగంగా పెరిగింది. వారి ఎత్తుగడలో కమ్యూనిస్టు వ్యతిరేక, స్తాలినిజం వ్యతిరేక కుతర్కంతో కూడిన కుటిలత్వాన్ని వారందరూ ఉపయోగించారు, కానీ వారి అసలు లక్ష్యం సాధారణంగా కార్డేనిజాన్ని, విప్లవాన్ని అంతమొందించడం.

సహజంగానే నాల్గవ అంతర్జాతీయ సంస్థనాయకుడూ, విశేషజ్నుడూ అని పేరుపొందిన లియోన్ ట్రాట్స్కీ సామ్రాజ్యవాదులూ, విప్లవప్రతీఘాత శక్తులూ కేంద్రీకరించి చేసిన ఈ యుద్ధంలో తన ప్రత్యేకమైన కర్తవ్యాన్ని, అసాధారణమైన కర్తవ్యాన్ని నిర్వహించి తన స్థానాన్ని ఆక్రమించాడు! "సాంప్రదాయవాద మార్క్సిస్టు-లెనినిస్టు" తన స్టాలిన్ వ్యతిరేక దాడికీ,ప్రగతి నిరోధకుల ఉమ్మడి ఐక్య సంఘటనకూ ఏకకాలంలో మద్దతిచ్చాడు. మరియు కార్డెజాన్ని, మరియు మెక్సికో విప్లవాన్ని (పరిగణనలోకి తీసుకున్న) ఒక పట్టుపడుతున్ననాయకులు ఏకైక పార్టీలు, యూనియన్ సంస్థలకు తన అద్భుత మైన వ్యాసాలలో అద్భుతమైన పదజాలంతో వ్యాఖ్యానించాడు.

కానీ తాను కార్డెనాస్ పైన దాడి చెయ్యడంలేదని ట్రాట్స్కీ ఆపకుండా చెప్పాడు.(అంతటి అర్ధం లేనిది!) కార్డెనిస్టులను, కార్డెనాస్ ను సమర్ధించే పార్టీలను, నాయకులను, యూనియన్లలోని వ్యక్తులను,వ్యవసాయ రంగ రాజకీయోద్యమంపై మాత్రమే ట్రాట్స్కీ దాడిచేశాడు. తన విధానాల రక్షణ కొరకు, అభివృద్ధి కొరకు కార్డెనాస్ ఏమి చేశాడో వాటిపైన మాత్రమే ట్రాట్స్కీ దాడిచేశాడు.అతని సుత్తి దెబ్బలు పునాదులపైన కాదు.( His pick-blows were not against the arch, yes, not against the columns.). కార్డెనాస్ కు ట్రాట్స్కీ వ్యతిరేకం కాదు, అధ్యక్షుని హోదాలో ఉన్న కార్డెనాస్ కు, ఒక సంపూర్ణ వ్యక్తిగా రిపబ్లిక్ యొక్క ప్రధమ మెజిస్ట్రేట్ కు, కానీ శ్రామికుల కున్న రాజకీయాధికారాలకు

వ్యతిరేకం, కార్డెనిజాన్ని ఏర్పరచి, ప్రజల, బూర్జువాల కేంద్రీకరణ, కార్డెనిజం యొక్క రాజకీయ నిర్మాణాన్ని ఏర్పాటు చేసిన ఎల్లప్పుడూ ఎక్కువ తక్కువలను స్పష్టం చేస్తున్న సూత్రానికి వ్యతిరేకం (!)పాప్యులర్ ఫ్రంట్ ఎత్తుగడలకు, కార్డెనాస్ యొక్క రాజకీయ వేదికకు మద్దతిస్తున్న పాప్యులర్ ఫ్రంట్ తప్ప మరేమీ కాని రాజకీయ సంకీర్ణానికి, నిర్మాణ దశలో ఉన్న పాప్యులర్ ఫ్రంట్ కు వ్యతిరేకంగా ట్రాట్స్కీ మరియు బూర్జువాలు అందరూ తమ సర్వ శక్తులు ఒడ్డి పోరాడారు. కావున ట్రాట్స్కీ వ్యక్తిగతంగా అధ్యక్షుడు కార్డెనాస్ కు శత్రువు కాదు కానీ కార్మిక వర్గానికి అతనిచ్చేమద్దతుకు, కార్మికవర్గ విప్లవానికి, అధ్యక్షుడు కార్డెనాస్ యొక్క ప్రగతిశీల రాజకీయాలకు, అతను ఉన్నట్లు, అవమానకరమైన స్థాయికి, రెండవ స్పానిష్ రిపబ్లిక్ విషయంలో వ్యతిరేకం.

ఆచరణలో, మెక్సికో జాతీయ విప్లవ రాజకీయాల నడవడికలో, రాజకీయ వేదికగా కార్డెనాస్ కు, మెక్సికో లోని జాతీయ విప్లవ రాజకీయ ఆచరణకు, మెక్సికో యొక్క ప్రస్తుత చారిత్రిక దశలో విప్లవానికి ఎత్తుగడగా ఈ కోణంలో చూసినప్పుడు, ట్రాట్స్కీ కార్డెనినిజంకు వ్యతిరేకం. ప్రస్తుత మెక్సికన్ రాజకీయ జీవితంలో ప్రగతి నిరోధకులతో ఉండడమంటే విప్లవానికి వ్యతిరేకంగా ఉండడమని నేను లెక్కించి చెప్పదలచుకున్నాను. అందుచేత ట్రాట్స్కీవాద సిద్ధాంతం, సరళమైన ట్రాట్స్కీవాద సిద్ధాంతం, ఎంత మూల్యం చెల్లించి అయినా కార్మికవర్గ విప్లవం అనే కుట్రపూరితమైన ట్రాట్స్కీవాద సిద్ధాంతం,స్పెయిన్ లో లాగానే నేటి మెక్సికోలో కూడా మూర్ఖత్వాన్ని మించినది, స్పష్టమైన విప్లవ ప్రతీఘాత శక్తుల వాగాడంబర వ్యక్తీకరణ. ట్రాట్స్కీ యొక్క మూర్ఖత్వమా? ట్రాట్స్కీ ఒక మానసిక రోగి అనడంలో అనుమానం లేదా? కాదు, అతను తెలివిగలవాడు, చాలా తెలివైన రెచ్చగొట్టే ప్రతీఘాత విప్లవకారుడు.

శరణార్థిగా చట్టపరమైన తన స్థితిని గౌరవిస్తూ, దేశంలోని అంతర్గత రాజకీయాలలో తానూ జోక్యం చేసుకోనని ట్రాట్స్కీ నొక్కి చెప్పాడు. తన దాడికి లక్ష్యం G.P.U. ఏజంట్లు మాత్రమేనని, ఆ కారణం చేత అంతర్జాతీయ రాజకీయాలలో పాత్రధారులు మాత్రమేనని వాదించాడు. ఇంతకు ముందే చెప్పినట్లు G.P.U. యొక్క ఏజంట్లు అధ్యక్షుడు కార్డెనాస్ యొక్క మెక్సికోలోని బూర్జువా ప్రజాస్వామిక విప్లవ ప్రభుత్వ ప్రవర్తన లోనే ఉన్న ఖచ్చితమైన రాజకీయ మద్దతు నుండే వచ్చారని చెప్పడంలో ట్రాటస్కీ చాలా జాగ్రత్త తీసుకున్నాడు. పర్యవసానంగా మరియూ ఆ కారణంగా వివిధ వేరు వేరు రంగాలలోని విప్లవ వ్యతిరేకులందరూ ఐక్యంగా ఇప్పుడు కొడుతున్న ఈ దెబ్బల ఏకైక బాధితులు మెక్సికోలోని బూర్జువా ప్రజాస్వామిక విప్లవకారులే.

ట్రాట్స్కీకి, ద్రోహి ట్రాట్స్కీకి, అతని దెబ్బలు ఇతరుల సాధారణ రాజకీయ ఉపరితలంపై కాక విప్లవ వాతావరణం యొక్క అత్యున్నత స్థాయిలో ఉన్న ఉన్నత రాజకీయ జాతిలో ఉద్భవించాయి. ఈ ద=హర్మంలో, జాతీయ, అంతర్జాతీయ ప్రతీఘాత విప్లవం చేస్తున్న స్టాలిన్ వ్యతిరేకత వ్యాప్తి యొక్క సమకాలీనీకరణ, తన స్వంత కత్తిపోట్లకు, ట్రాట్స్కీ యొక్క వెన్నుపోట్లకు మాత్రమే ప్రతిస్పందించింది, ఇంకా, ట్రాట్స్కీ యొక్క తర్కానికి ఏదైనా విలువ కల్పించడానికి, ప్రగతినిరోధక శక్తుల సాధారణ మరియు ఏకగ్రీవ దూకుడుకు మెప్పుకలిగించే ఆసక్తులపైనే కాల్పులు జరిపారు. రాజకీయ నాయకుడు ట్రాట్స్కీకి, ఏకకాలంలో దాడి అంటే లెక్క లేదు, బాధితుడి రాజకీయ వ్యక్తిత్వంపై ఏ గౌరవం లేదు,దురాక్రమణదారుల బృందం యొక్క రాజకీయ స్వభావం, లేదా దాడి యొక్క ఉద్దేశ్యంపట్ల ఏ పట్టింపు లేదు. అతని కట్టె ఎర్రదైతే చాలు… అందుచేత అతని బాకుకు లక్ష్యంగా ఉన్న ఇతరుల గురించి నేను మీకు ఏమి (సమాచారం ఇవ్వగలను) చెప్పగలను.

మెక్సికోకు వ్యతిరేకంగా డైస్ కమిటీ కార్యకలాపాలు వెలుగులోకి వచ్చినాక, దానితోపాటు స్టాలినిజానికి వ్యతిరేకంగా, కార్డెనిజానికి వ్యతిరేకంగా, ('ఎల్ కార్డినిస్మో స్టాలినిజంటే',అని సామ్రాజ్యవాదులు దీనికి ముద్ర వేసినట్లు) భూపంపకానికి వ్యతిరేకంగా, సమ్మె హక్కుకు వ్యతిరేకంగా, పెట్రోలియం సంస్థలను జాతీయం చెయ్యడానికి వ్యతిరేకంగా, ట్రాట్స్కీ అంటే మెక్సికో అంతరంగిక రాజకీయాలలో జోక్యం చేసుకొని ట్రాట్స్కీ, విప్లవానికి ఛాంపియన్ అయిన ట్రాట్స్కీ, అత్యంత శక్తివంతులైన స్టాలిన్ వ్యతిరేక బూర్జువా మల్లయోధులు ఏ దేశానికి చెందినవారైనా వారితో ముఖాముఖి పోల్చినప్పుడు స్టాలిన్ వ్యతిరేకత విషయంలో తాను అజేయమైన ఛాంపియన్ ను అని నిరూపించుకోవడానికి ఎంత ముందుకు వెళ్ళగలడో అంత ముందుకు ట్రాట్స్కీ వెళ్ళాడు. ప్రతిచోటా ఉన్న బూర్జువాల అత్యంత తీవ్రమైన ద్వేషం స్టాలిన్ పైనే అనడాన్ని ఎవరు కాదనగలరు? డైస్ యొక్క స్టాలిన్ వ్యతిరేకత కార్డెనిజాన్ని అంటే మెక్సికన్ విప్లవాన్ని మరియూ ఇదే మార్గంలో సాధారణ విప్లవాన్ని తక్షణమే వ్యతిరేకిస్తున్న పద్ధతి కాక మరొకటి కాదనే వాస్తవాన్ని తెలివిగలవాడైన ట్రాట్స్కీ ఇప్పుడు ఇంకేమాత్రమూ దాచి ఉంచలేకపోయాడు. అతని (Iscariotism )మోసపూరిత సిద్ధాంతం యొక్క

ముసుగు తొలగించినప్పుడే అది తెలిసింది. నమ్రత యొక్క అవశేషాలా? ద్రోహియొక్క కుతర్కమా! మెక్సికన్ స్థాయిలో రాజకీయసమాధానాన్ని,అల్టి మాస్ నోటీసియాస్ సంచలనాత్మకంగా ప్రచురించిన, మెక్సికన్ ప్రభుత్వ యంత్రాంగంలో స్టాలినిస్టులు చేస్తున్న ఊహాజనిత దాడులను గురించి ఉద్దేశ్యపూర్వకంగా తెలియజేయాలనే ధ్యేయంతో డియెగో రివేరా యొక్క ఉదార గళాన్ని ఉపయోగించాడు. స్టాలినిజంపై మరొకమారు దెబ్బకొట్టడానికి మరియు కార్డెనిజం స్టాలినిష్టు లను కానీ పెంచుతున్నదని డియోస్ కు చెప్పడం... అనే రెండు కర్తవ్యాలను పూర్తిచెయ్యడానికి ఆ విధంగా అతను ప్రయత్నించాడు. మెక్సికోకు వ్యతిరేకంగానూ, తిరోగమనవాదులకు అనుకూలంగానూ సామ్రాజ్యవాదుల వత్తిడి చాలా వరకు ముగిసిన తరువాత అతను ఇది చెప్పాడు. అయినప్పటికీ ఈ పరిసయ్యుడు టెక్సాస్ ప్రతినిధిని ఉరితీసిన కార్యకలాపాలతో తనకేమీ సంబంధం లేదని హామీ ఇచ్చాడు. మా దేశానికీ, దాని ప్రజలకూ ప్రముఖ శత్రువుతో తనకు గల సంబంధాన్ని గురించి వ్రాతపూర్వక సాక్ష్యాలను ఈ మహా గద్ద (గ్రేట్ ఈగల్) అడిగాడు. (?) ఈ సందర్భంలో, అతని దేశద్రోహ లక్ష్యం కంటే తక్కువది స్టాలినిస్ట్ అధికారస్వామ్యం పైనా మరియు స్టాలినిస్ట్ మిత్రులపైనా దాడి మాత్రమే అని చెప్పే అతని మానసిక స్వీయ సమర్ధన అయి ఉండాలి. అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని అత్యంత ప్రగతినిరోధక శక్తులకు ప్రతీక అయిన డైస్ మూక దాడితో పాటు ఇతని దాడి కూడా జరగడం ఏమంత ప్రాముఖ్యతగల విషయం కాదు. 'అతని వేదిక, ట్రాట్స్కీ యొక్క వేదిక భిన్నమైనది. అది మొత్తం ప్రపంచానికి చెడు చెయ్యాలనుకుంటున్నది, ప్రపంచ ప్రతీఘాత విప్లవానికి మరియు చాలా బాగా శుద్ధిచేసిన, సరళరేఖపైన నడిచే మార్క్సిస్టు-లెనినిస్టు విప్లవాలకు కావలసినది కూడా అదే! అతని ఏకైక శత్రువుకు అధ్వాన్నమైనది అది.

స్పెయిన్ లో P.O.U.M. సమగ్రంగా చేసిన నేర సన్నివేశాలనే ట్రాట్స్కీ మెక్సికోలో మరలా చేశాడు.మెక్సికోలో అతని హోదా రాజకీయ శరణార్థి అయిన కారణంగా అక్కడ అతను తగినంత బహిరంగంగా చెయ్యగలిగిన, అతని ఎత్తుగడ ఇక్కడ మోసపూరితమైనది. స్పెయిన్లో ఎంత మూల్యం చెల్లించి అయినా కార్మికవర్గ విప్లవం అనే పేరున – పాప్యులర్ ఫ్రంట్ రాజకీయాలకు వ్యతిరేకమైన – ఒక తెలివిమాలిన మరియు ఆత్మ శుద్ధిలేని సిద్ధాంతంతో – ఫ్రాంకోయిజం, అంతర్జాతీయ ఫాసిజం వారిని వెనుకనుండి కాల్చిచంపడానికి వీలుగా రిపబ్లికన్ సంకీర్ణం యొక్క చేతులు కట్టివేసింది. మెక్సికోలో కార్డెనిస్టు కార్యక్రమం చుట్టూ ఐక్యమయిన వామపక్ష శక్తులతో పరోక్షంగా పోరాడుతూ అతను తన విన్యాసాన్ని పునరావృతం చేశాడు.

ట్రాట్స్కీ చనిపోయాడు,ఇప్పుడతను తనని తాను సమర్థించు కోలేడు. ఎలిజోనో, పికెలుగా, శాంతా అన్నా, విక్తోరియానో హుఎర్త, గుజర్డోలు కూడా చనిపోయారు,వారి రాజద్రోహ పాపానికి ఫలితమని సూచించడానికి ఇదేమంత ప్రాముఖ్యత కలది కాదు. ట్రాట్స్కీ కచ్చితంగా చనిపోయాడు, కాని ఆతని పిచ్చి రాజకీయాల కుళ్ళు అతని సిద్ధాంతాన్ని కొత్తగా స్వీకరించినవారిలో, అతని శిష్యులలో, ప్రతీఘాత విప్లవశక్తులను నొప్పించే విధంగా అతను నిజమైన విప్లవాన్ని గురించి, నిజమైన మార్క్సిజం-లెనినిజం గురించి మాట్లాడి, మెక్సికో లోని మరియు ప్రపంచం లోని పెట్టుబడి దారులచే ప్రచండంగా ఎలా చప్పట్లు కొట్టించాలో తెలిసిన ఈ నిష్ణాతుని యొక్క అద్భుత సామర్థ్య వారసులలో, ఆతని పిచ్చి రాజకీయాల కుళ్ళు ఇంకా జీవించే ఉంది. మార్క్సిస్టు-లెనినిస్టు,అంతర్జాతీయ సమాజంలో స్థిరమైన కొత్త విప్లవ ప్రతీఘాత దూషణ బృందాలను ఏర్పరచిన, ఏక కాలంలో మార్పులేని స్టాలిన్ వ్యతిరేకి, అంతర్జాతీయ స్టాలినిజం వ్యతిరేక విప్లవ ప్రతీఘాతకుడు కూడా అయిన, కార్డెనాస్ యొక్క రాజకీయ సమర్థకులను మెక్సికన్ విప్లవ ప్రతీఘాత శక్తులతోనూ, అంతర్జాతీయ కార్డెనిజం యొక్క వ్యతిరేకులతోనూ ఎగతాళి చేస్తూ కార్డెనాస్ కు కృతజ్ఞతలు తెలుపుతున్న కపటి, ప్రోఫిస్టాస్ అనుకూల, హుఎర్టిస్టాస్ అనుకూల, అల్మాజానిస్టాస్, మెక్సికన్ ఫాసిస్టుల... అలుపెరగని చప్పట్ల మధ్య కార్మికవర్గ విప్లవాన్ని గురించి అనర్గళంగా ఉపన్యసించే లియోన్ ట్రాట్స్కీ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని దూషించే, అంతర్గతంగానూ మరియు బాహ్యంగానూ ఉన్న విప్లవ ప్రతీఘాత శక్తులను అన్నిటినీ లెక్కించి మరీ కలిపాడు. ప్రగతిశీల మెక్సికన్ ప్రభుత్వ బలగాలు కృతజ్ఞతాపూర్వకంగా రక్షణ కల్పించిన కోయోకోన్లోని తన కోటలో అతను మరింత సుఖంగా స్థిరపడ్డాడు.

ఆవిధంగా ఊహాతీతమైన వాస్తవికతకు వ్యతిరేకంగా అవశ్యంగా పోరాడవలసిన కర్తవ్యానికి బలహీనుడైన విప్లవకారుడు మాత్రమే తనకుతానుగా విధ్వంసం చేస్తాడు. కానీ అది ఎలా చెయ్యాలి? మూడు సంవత్సరాల కాల వ్యవధిలో మెక్సికోలోని కార్మికసంస్థలు చెయ్యలేనిదానిని ఎలా నిర్వహించాలి?

మెక్సికన్ కార్మికోద్యమాన్ని, మెక్సికోలోని తన ప్రధాన కార్యాలయాన్ని తాత్కాలిక నివాసంగా మరియు తన రాజకీయ కార్యకలాపాలకు వేదికగా చేసుకుని ట్రాట్స్కీ నిర్వహించి సాధించిన వాస్తవంగా పరిగణించిడమైనది. C.T.M (కాన్ఫెడరేషన్ డే ట్రాబజడోరెస్ మెక్సికానోస్) ఈ క్రింది ప్రకటన కారణంగా దాని పోరాటాన్ని పూర్తిగా పరిమితం చేసుకున్నది ('C.T.M. మరియు ట్రాట్స్కీ' అనే శీర్షికతో C.T.M. 1938, ఫిబ్రవరిలో ప్రచురించిన కరపత్రంలోని 17వ పేజీ): "ట్రాట్స్కీకి సంబంధించిన నిర్దిష్ట విషయంలో మెక్సికోలో అతని తాత్కాలిక నివాస బాధ్యతను, అనుమతిని ఇచ్చిన, రాజకీయ హక్కులను ఆచరించి అమలుజరపడం తన ప్రత్యేకక బాధ్యతగా ఉన్న మెక్సికో ప్రభుత్వానికే వదిలివేసింది." ఏదైనా నిరాకరణను ఇంతగా ఆమోదించడం చూశామా? ఇంతకన్నా మాటలకందని చేతులుదులుపుకునే దౌత్య రూపాన్ని ఎప్పుడైనా చూశామా? ఏ సంఘటనలోనైనా కార్మికోద్యమం యొక్క సంసిద్ధతతో ఎటువంటి సంబంధం లేని 'ఎత్తుగడలతో' వ్యవహరిస్తుంది. మెక్సికన్ కార్మిక విప్లవోద్యమం యొక్క ఏకైక అగ్రగామిదళం మెక్సికన్ కమ్యూనిస్టు పార్టీ, అయినప్పటికీ నాయకత్వం యొక్క అవకాశవాదం కారణంగా ఆ సమయంలో అది కొద్దిపాటి శక్తిని కలిగి ఉంది, కానీ తన కర్తవ్యాన్ని కనీసంగానైనా నిర్వహించడానికైనా అది సరిపోదు.

అటువంటి వాస్తవికత సూచించే రాజకీయ పక్షవాతాన్ని నివారించడం సాధ్యమేనా? C.T.M.లోని రాజకీయ స్పర్శలేమిని తొలగించడం సాధ్యమేనా? జడత్వంతో బాధపడుతున్న కమ్యూనిస్టు పార్టీ లోని జడత్వాన్ని నిర్మూలించడం సాధ్యమేనా? ప్రయోజనం తప్పుదోవపట్టినట్లు కనిపిస్తున్నా ప్రయత్నం చెయ్యడం మనకర్తవ్యం. నైతిక క్రమశిక్షణకు లోబడి సాధ్యమైన అన్ని మార్గాలలోనూ ప్రయత్నించడమే మన కర్తవ్యం. మెక్సికన్ కార్మికోద్యమాన్ని కదలకుండా దిగ్బంధించిన తీవ్రమైన బలహీనతకు వ్యతిరేకంగా, దాని అధికారస్వామ్యానికి వ్యతిరేకంగా (ఇంతకూ ముందు ఉదహరించిన ప్రకటనలో అనర్గళంగా వ్యక్తం చేసిన విధంగా), అది రాజకీయంగా ఆధారపడడానికి వ్యతిరేకంగా, దాని వ్యూహాత్మక స్నేహ సంబంధాలకు వ్యతిరేకంగా, మెక్సికోలోని రాజకీయ కార్యకర్తలనూ కార్మికోద్యమాన్నీ ఇప్పటికీ నాశనం చేస్తున్న మోరోనిజం నుండి వారసత్వంగా వచ్చిన అన్ని మచ్చలకు వ్యతిరేకంగా, చిన్న కార్పోరేట్ సంస్థల రంగంలోనూ మరియూ వక్తృత్వపరిభాషలోనూ పురోగతి ఉన్నప్పటికీ ఆవిధంగా మనం సమాంతరంగా పోరాటం చెయ్యగలం.

కోయాకాన్ ఫాస్ట్ కోర్టుముందు దర్యాప్తు ప్రకటనలో నేను ప్రస్తావించిన నేను నాటకీయ పోరాట జీవితం గడిపిన సమయంలో, మెక్సికో లోని ప్రమాదకరమైన ట్రాట్స్కీ యొక్క ప్రతీఘాత విప్లవ కేంద్రం యొక్క ప్రమాదకరమైన నివాసానికి వ్యతిరేకంగా కార్మికుల, రైతుల, ప్రజల సమీకరణను నిర్వహించడంపై అంగీకారానికి అన్వేషణలో మెక్సికన్ కమ్యూనిస్టు పార్టీ యొక్క పది, ఇరవై,ముప్పై, సమావేశాలలో నేను పాల్గొన్నాను. నా అభిప్రాయంలో పది, ఇరవై, ముప్పైవైఫల్యాలు ఎదుర్కొన్నాము. కార్డేనాస్ కు అత్యంత సంకుచిత రాజకీయ సంఘీభావం తెలపడం ద్వారా మెక్సికన్ కమ్యూనిస్టుపార్టీ తన స్వీయ స్వాతంత్రాన్నీవిప్లవ పోరాట పటిమను కోల్పోయినప్పుడు, అధ్యక్షుడు కార్డేనాస్ యొక్క అత్యంత నిలకడైన నిర్ణయాలలో ఒక దానిపట్ల ప్రజల నిరాకరణను మెక్సికన్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం కనీసం ఎందుకు అర్ధం చేసుకోలేక పోయింది?లోంబార్డోటోలెడానో మరియు అతని ముఠాని (సమూహాన్ని) గురించి ఎవరూ మాట్లాడవలసిన అవసరం లేదు. అధ్యక్షుడు కార్డేనాస్ యొక్క బలహీనతలు, తప్పులు చాలా సన్నిహితమైన, రహస్య మందలింపుకు లేదా చాలా వరకు వినయపూర్వకమైన సంప్రదింపులు లేదా డిమాండ్లకు మాత్రమే అర్హమైనవి. వారికి ట్రాట్స్కీ యొక్క కార్యకలాపాలు చెడ్డవి మరియు అసహ్యకరమైనవి కానీ అధ్యక్షునితో వారి దౌర్జన్యపూరిత సంబంధాలు అధ్వాన్నమైనవి. అన్నిటికన్నా ఎక్కువగా, పెద్దమొత్తం లోని ట్రాట్స్కీ వ్యతిరేక వివాదాలు 'ఎత్తుగడ' రీత్యా వారికి అసౌకర్యంగా అనిపించాయి. పాత మోరోనిస్టా భావన కార్మికులను చైతన్యపరచడానికి ప్రాణాంతకమైనది. మరియు నేషనల్ కాంపెసిన్ ఫెడరేషన్? మరియు మిగిలిన మెక్సికో యొక్క కేంద్ర యూనియన్లు? మరియు దేశం లోని ఇతర ప్రొఫెషనల్ అండ్ ఇండస్ట్రియల్ యూనియన్లు? మరియు మొత్తంగా, భూమి మీద మిగిలిన అందరు కార్మికులు, రైతులు, ప్రజాదరణ పొందిన సంస్థలు? అసాధ్యమా!

ఏ రాజకీయ లేదా యూనియన్ సంస్థతోనూ సంబంధం లేకుండా ఉండి పూర్తిగా స్వతంత్రంగానూ స్వయం ప్రతిపత్తితో అత్యంత రహస్యంగా జరిపే చర్య మాత్రమే దీనికి పరిష్కారం. ఫ్రాంకో యొక్క దుస్సాహసుల నుండి రహస్యంగా ఉంచినప్పుడే చర్య సాధ్యమౌతుంది. తీవ్రమైన

నిర్ణయమే కానీ అనివార్యమూ, అవస్యమూ అయిన నిర్ణయం.

కనుక అది జరిగింది, ట్రాట్స్కీ ప్రధాన కార్యాలయాన్ని బహిరంగ పరచాల్సి వచ్చింది. మెక్సికన్ ప్రజల, మెక్సికన్ జాతి యొక్క ప్రయోజనాలను అది డిమాండు చేస్తుంది.

పర్యవసానంగా ఈ పనిలో పాల్గొనడం నన్ను కలవరపెట్టలేదు. అందుకు భిన్నంగా, గూఢచర్యం ద్వారా, రెచ్చగొట్టే చర్యలద్వారా, మెక్సికన్ జాతీయ స్వాతంత్ర్యానికి, మెక్సికన్ విప్లవానికి ద్రోహం చేస్తున్న రాజకీయ కేంద్రాన్ని బహిరంగం చెయ్యడానికి తోడ్పడుతున్న చర్యకు తోడ్పడానికి మించిన గొప్ప గౌరవం మెక్సికన్ విప్లవకారునికి మరొకటి ఏదీ లేదని, 1911 నుండి దాని సైనికులలో, మిలిటెంట్లలో ఒకనిగా ఉన్న నాకు, సోషలిజం ప్రయోజనాల కొరకు అంతర్జాతీయంగా జరుగుతున్న పోరాటానికి తోడ్పడటమే అని నేను పరిగణించాను.

నేను అప్పుడూ, న్యాయస్థానం ముందు ఇప్పుడు నేనిచ్చే వివరణలోనూ నేను నిజమే చెబుతున్నాను. నా ఈ ప్రకటన (ఉపోద్ఘాతం) ఇదే సమయంలో ప్రచురించడంతో అది అంతిమ రూపంలో పూర్తిగా బహిర్గతమౌతుంది.

సందర్భ వివరణలు:

1. మాగ్జిమాతురా అత్యుత్తమ నాయకుడు లేదా మహోన్నత నాయకుడు అని పిలవబడుతున్న అధ్యక్షుడు జనరల్ ప్లూటర్కో ఎలియాస్ కాల్లెస్ ను సూచిస్తుంది. అతను అధికారంలో లేనప్పుడు తెరవెనుక ఉండి దేశాన్ని పాలించాడు.
2. కార్డెనాస్ ను విమర్శించడానికి సిక్యురోస్ ఉపయోగించిన పదం మాడరిస్మో. అమెరికా సంయుక్త రాష్ట్రాల సామ్రాజ్యవాదంపై విరామం లేకుండా పోరాడిన, అమెరికా సంయుక్త రాష్ట్రాల రాయబారి హెన్రీ లేన్ విల్సన్ సహకారంతో జనరల్ విక్టోరియానో హుటెరా చేతిలో హత్యకు గురైన, ప్రశంసలు పొందిన మెక్సికన్ విప్లవ నాయకుడు మాడెరో. కాల్పనిక జనరంజక నేత అని తాను భావించిన మాడెరో మరియు కార్డెనాస్ ఒక్కరేనని సూచించడానికి ఆ తరువాత సంవత్సరాలలో మాడెరిస్మో అనే పదాన్ని సిక్యురోస్ ఉపయోగించాడు.
3. స్పానిష్ అంతర్యుద్ధంలో, ఫాసిస్టు వ్యతిరేక పోరాటంలో తమ వంతు భారం మొయ్యడంలోనూ, పాప్యులర్ ఫ్రంట్ ను సమర్ధించడం లోనూ ట్రాట్స్కీ యొక్క 'పార్టిడో డె ఒబెరో డె యూనిఫికేషన్ మార్క్సిస్టా (POUM) పాత్ర నమ్మదగనిది.
4. అగోర్జోమడోస్, సిక్యురోస్ 'అగోరార్' లేదా 'అగోర్గోజార్సే' అనే పదాన్ని 'అధికారంలో ఉన్న వామపక్ష వాదులు... మితవాదుల యొక్క లేదా అతివాదుల యొక్క శక్తిని మితవాద చీడపురుగులు (వీవిల్స్) (అగోర్జోమడోస్)తినివేస్తాయి అనే భయపెట్టే భవిష్యత్ అంచనాల వలన ఆత్మరక్షణలో (అగోర్జోమడోస్) ఉన్నారు.
5. మోరిస్టా. CROM (కాన్ఫెడరేషన్ రీజినల్ ఒబెరా మేక్సికానా) యొక్క అవినీతి పరుడైన నాయకుడు లూయిస్ N. మోరోనెస్. అతను కార్మిక సంఘ కార్యదర్శి కూడా.
6. కాంపాడ్రజ్గో. కంపాడ్రె నుండి గాడ్ ఫాదర్, ఇక్కడ దీనిని వ్యంగ్యంగా వాడారు, కుట్ర అని కూడా అర్ధం.

స్పానిష్ నుండి ఆంగ్ల అనువాదం: ఫిలిప్ స్టెయిన్.

# The Assault on the House of Leon Trotsky

David Alfaro Siqueiros

David Siqueiros is well-known as a master of Mexican revolutionary mural art as well as a combatant in the defence of the Spanish democratic republic from fascism. His role in the assault of the house of Leon Trotsky in May, 1940 has long been clouded in obscurity. Siqueiros' speech in court which is published here for the first time, from the archives of the siqueiros foundation in Mexico, elucidates the political motives of the artist in this bizarre event. Siqueiros felt impelled to this act after experiencing at first hand the negative role of the Trotskyite POUM during the anti-fascist war in Spain. He wanted to vindicate the honour of Mexican democracy which had been besmirched by the presence of Trotsky in Mexico. With Hitler's army poised to strike to the east Siqueiros found it necessary to mount an act of protest to stop Trotsky from using Mexico as a springboard for his attacks on the Soviet Union. The protest was designed to gather, without bloodshed, documentary proof about the money which Trotsky was getting from the reactionary Hearst newspaper chain and to precipitate a scandal which would oblige the Cárdenas government to close down Trotsky's headquarters in Mexico. The armed protest ended in fiasco. Trotsky lay hidden under his bed shielded by his wife, in the confusion of the attack the documents which siqueiros hoped to find were not hunted for; Trotsky remained firmly ensconced in Mexico. The Communist Party of Mexico categorically stated that it had nothing to do the action. Three months later in an attack unrelated to the activities of Siqueiros Trotsky was assassinated. For Siqueiros the protest resulted in months of hiding, jail and years of exile. Details of this may be found in the biography of Siqueiros by Phil Stein recently issued by International Publishers, New York. The Court deposition of Siqueiros at a broader level gives a picture of the problems faced by the communist and democratic movement from Trotskyism in the 1930s in Spain and elsewhere. At that time Siqueiros was not to know that Trotsky was supplying information to the FBI about the international communist movement through the US consulate in Mexico. After the Twentieth Congress of the CPSU in 1956 the critique of Trotskyism was gradually toned down. This was not a matter of surprise for, as has been pointed out by Kaganovich in his memoirs, Khrushchev had been a supporter of Trotsky in 1923-24 so that his 'secret speech' represented a return to his political roots.

Political reasons that made it possible and inevitable. The psychological-political process in which it incubated. The reason for my participation.

To public opinion in general.

To the Mexican proletariat in particular.

To the Judge of the Court of the First Instance in Coyoacán.

The Assault on the House of Leon Trotsky

When the Mexican combatants, in the first days of January 1937, arrived in Spain to fight for the Republic in the ranks of the Popular Army, we met with the overbearing reproach that 'President Cárdenas gave arms to the Spanish people in order to fight for the Revolution, but at the same time he gave arms to Leon Trotsky in order that from revolutionary Mexico he can struggle against the Revolution, and the corollary to this, no less cruel that 'before this passed the incalculable passivity of the Mexican labour movement.'

In vain we the Mexicans pledged to erase so deep a resentment. To our arguments about the 'traditional political Mexican hospitality', we were answered with the logic of 'yes; traditional political hospitality for the revolutionaries, for Marti, for Julio Antonio Mella, for the mother of Prestes, and no hospitality and protection to the most significant general headquarters of the international counterrevolution.'

